

ఆకాశం నల్లరంగు చీర కట్టినట్టుంది సరుగుడు చెట్ల సవ్వడి, కీచురాళ్ళ రొద భయంకర నిశ్శబ్దాన్ని ఛేదిస్తున్నాయి. అద్దూ, అదుపు లేని సముద్రం అలలతో పరవళ్ళు తొక్కుతుంది. అర్థరాత్రి అందునా అమావాస్య కావడంతో మదించిన మదపు టేనుగులా వుంది సాగరం. అంతటి భయంకర సాగరానికి వెరవకుండా దగ్గరి కెళుతున్నారిద్దరు. ఒక యువకుడు, యువతి. మోకాలిపై లోతులో నిలబడి ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ, మూగకళ్ళతో

# తల్లితండ్రులుగా మారండి

## శ్రీకాకుళపు రామకృష్ణ

మాట్లాడు కుంటున్నారు. ఆకాశాన్నంటుదామని పైకెగసిన ఒక కెరటం మధ్యలోనే విరిగి వారిపై పడింది. ఈ ప్రపంచంలో మీకు చోటు లేదు అన్నట్టు తనలో యిముడ్చుకుంది విశాల హృదయంతో సాగరం

వాళ్ళ చరిత్ర పునరావృతం అవుతూ వున్నదే కొడుకు ప్రేమకి ఖరీదు కట్టాడా యువకుడి తండ్రి తన వ్యసనంతో కూతురి ప్రేమకి సంకెళ్ళు వేశాడా యువతి తండ్రి. పవిత్రమైన వారి ప్రేమ బంధాన్ని వివాహబంధంగా మార్చడానికి అడ్డుగోడలై నిలిచారా పెద్ద లిద్దరు. ఫలితంగా వారి పిల్లలు ప్రపంచం నుండి నిష్క్రమించారు

* * * *

రవి విద్యార్థి దశలో వున్నాడు. లేమి అంటే తెలియని కుటుంబానికి ఒక్కడే కొడుకు ఉరకలు వేసే వయసు వయసు చేసే చిలిపి పనులు అవసరాన్ని మించిన డబ్బు రవిని ఒక పోకిరిలా వేశాయి. కాలేజీలో రవిచేత అవమానింపబడని ఆడపిల్ల లేదంటే అతిశయోక్తి కాదు ఓ రోజు తెలుగు లెక్చరర్ పాఠం పూర్తి చేసి డౌట్స్ అడగమంటే "ఈ రోజు పద్మజెందుకు కోపంగా వుంది సార్?" అని అడిగాడు దాంతో ఆ పద్మజ పద్మాలవంటి నయనాలు అశ్రుపూరితా లయ్యాయి వారం రోజులు సస్పెండ్ కాబడ్డా మళ్ళీ మొదలు. ఇంట్లో ఒక్కడే కొడుకు కావడంతో ఏమీ అనలేక పోయేవారు. ఆ రోజు రవి జీవితంలో మరపురాని రోజు. రవిలోని సద్గుణాలు బయటకు తీసిన రోజు. ఆ రోజు...



ట్రాన్స్‌ఫర్ వల్ల రవి క్లాసులో ఒక అమ్మాయి చేరింది. ఈ విషయం రవికి తెలియదు మామూలుగా క్లాసుకి వచ్చాడు అమ్మాయిల వంక చూస్తూ. రాధ, గిరిజ, రాణి, వారిజ, నీరజ, వాణి, పద్మజ,. పద్మజ ప్రక్కన ఎవరో కొత్త అమ్మాయి సోగకళ్ళతో ముద్ద మందారం స్నిగ్ధ సింధూరంలా వుంది ఆగిపోయాడు రవి.

"ఎక్స్‌క్యూజ్‌మి, మీ పేరు? ఎక్కడ్నుంచి వచ్చారు?"

"వరంగల్ నుండి వచ్చాను నా పేరు అవంతి" మాటల్లో కంగారు, అంతకు ముందే రవి గురించి తోటివాళ్ళు అంతా చెప్పారు.

"థాంక్స్, నా పేరు రవికుమార్ సింప్లీ రవి. మీకే అవసరం వచ్చినా నన్నడగండి " అని తన సీటులోకి వెళ్ళి కూర్చున్నాడు రవి

"అవంతి, ఎంత అందమైన పేరు, అందమైన మనిషి లెక్చరర్ పాఠం సాగుతున్నా రవి ఆ ఆలోచనలన్నీ అవంతి పైనే అవంతిని చూడగానే అందరిలా ఏడిపించాలని పించడం లేదు ఏదో స్పందన, గౌరవం కలుగు తున్నాయి. ఏదో ఆకర్షణ స్వంత మనిషిలా అనిపిస్తుంది అవంతి ముందు సిల్లీగా కన్పించకూడదు." నిర్ణయించుకున్నాడు రవి

రోజులు గడుస్తున్నాయి. రవి క్రమం తప్పకుండా కాలేజి కొస్తున్నాడు అదివరకటి పోకిరి అలవాట్లన్నీ మానుకున్నాడు. ఇప్పుడు రవి ఉత్తమ విద్యార్థిగా గుర్తింపబడుతున్నాడు అతనిలో అజ్ఞాతంగా వున్న ఉత్తమ లక్షణాలని తనకి తెలియకుండానే తట్టిలేపింది అవంతి

పరిక్షలై పోయాయి చివరి రోజనన్నా అవంతితో తన మనసులోని మాట చెబుదామను కున్నాడు కాని చెప్పలేక పోయాడు చెబితే ఏమనుకుంటుందో అని వూరుకున్నాడు.

రిజల్ట్స్ వచ్చాయి. అవంతి కాలేజీ కొచ్చింది మార్కుల కోసం అవంతి దగ్గరెవరూ లేకపోవడంతో వెళ్ళి అడిగాడు రవి.

"అవంతి, నీతో కొంచెం మాట్లాడాలి, కాలేజి నుండి వెళ్ళేటపుడు వీలవుతుందా?"

'నాతోనా! సరే కాలేజీ నుండి వెళ్తూ మాట్లాడదాం" అంది అవంతి.

రవి, అవంతి నడుస్తున్నారు ఏదో చెప్పాలి. తన మనసులోని మాట ఎలా వ్యక్తం చేయాలో తెలీక మథన పడుతున్నాడు రవి. చివరికి అవంతి అంది.

"ఏదో మాట్లాడా లన్నారు?"

"అవును "

"చెప్పండి."

"ఈ సంవత్సరం కాలేజీ ఫస్ట్ ఎవరో తెలుసా?" అడిగాడు రవి.

"తెలుసు. మీరేగా."

"అవును నైన్టీ పర్సెంటొచ్చింది అది కూడా తెలుసుగా?"

"తెలుసు. అయితే....?"

# కలిస్తే!

దేశం దేశం
కలిస్తే ప్రపంచం
నదులూ నదులూ
కలిస్తే సముద్రం
చేయీ చేయీ
కలిస్తే స్నేహం
మాటా మాటా
కలిస్తే ఐకమత్యం
స్వరమూ స్వరమూ
కలిస్తే రాగం
గొంతూ గొంతూ
కలిస్తే యువళగీతం
మనసూ మనసూ
కలిస్తే మమకారం

—మంతెన విజయలక్ష్మి

# "తల్లి తండ్రులూ మారండి"

"లాస్టియర్ ఎంతొచ్చిందో తెలుసా?" మళ్ళీ అడిగాడు

"తెలియదు " అంది అవంతి

"ఆర్డినరి అత్తెసరు మార్కులు. పైగా కాలేజీలో బాడ్ నేమ్ కూడా వుండేది ఈ సంవత్సరం కాలేజీ ఫస్ట్, బెస్ట్ స్టూడెంట్ అవార్డ్ వచ్చాయి ఇవి ఎవరి వల్ల వచ్చాయో తెలుసా?'

"ఎందుకు తెలియదు. ఇదంతా మీ పట్టుదల, కృషి "

"కాదు అవంతి కాదు. ఇది నా గొప్పతనం వల్ల వచ్చింది కాదు ఓ మనసున్న మిత్రురాలి సందర్శనం వల్ల వచ్చింది."

"ఇంతకీ ఎవరావిడ?"

"అ ...వం.. తి "

"వ్వాట్!?"

"అవును అవంతి, ఆ రోజు నువ్వు కాలేజీలో అడుగు పెట్టిన దగ్గిర్నుంచి నాలో పరివర్తన మొదలయ్యింది. అందరిలా కాక నువ్వెంతో వున్నతంగా కన్పించావు. అందుకే నీ కంటికి అల్లరి చిల్లరగా కనపడ కూడదని ప్రయత్నించి సఫలమయ్యాను ఫలితంగా ఈనాడింత పేరు వచ్చింది. నువ్వే కనుక కనపడకపోతే నే నెప్పటిలా అజ్ఞానంతో పోకిరిలా వుండేవాడిని. ఇదంతా నీ గొప్ప అవంతి."

"ఏమిటి, నువ్వనేది?" ఆశ్చర్యంగా అడిగింది అవంతి

"నిజం అనాటి నుండి నువ్వు నా మనసులో చోటు చేసుకున్నావు. మన స్నేహాన్ని బంధుత్వం చేసుకుందాం. మా యింట్లో చెప్పి పెద్దల అంగికారంతో వివాహం చేసుకుందాం కాదనకు అవంతి. రేపేలోగా నీ నిర్ణయం చెప్పు ఏది ఏమైనా నా కోరిక మన్నిస్తావనే ఆశ వుంది బై" వెళ్ళిపోయాడు రవి.

రవి చెప్పింది విని మ్రాన్పడిపోయింది అవంతి నెమ్మదిగా ఆలోచిస్తూ ఇంటికి వెళ్ళింది రాత్రంతా ఆలోచన "రవిలో ఏం తక్కువ? ఆస్తి, అందం, చదువు అన్నిటిని మించి ప్రేమించే హృదయం యస్ , ఐ లవ్ హిమ్."

ఏక్ దూజేకేలియే సినిమా నుండి వస్తున్నారు రవి, అవంతి మాట్లాడుకుంటూ.. "మన ప్రేమ ఈ సినిమాలోలా ట్రాజెడీ కాకూడదు అవంతి. ఈ రోజే మా ఇంట్లో చెబుతాను అన్నాడు రవి

"అలాగే, నేను కూడా చెబుతాను మా యింట్లో" చెప్పింది అవంతి

రవి యింటికొచ్చేసరికి యింట్లో వాతావరణం హుషారుగా వుంది ఆ సమయంలో రవి తన ప్రేమ విషయాన్ని తలితండ్రుల చెవిలో వేశాడు. అంతే ఆ ఆనంద వాతావరణంలో బాంబు పేలినట్టయింది. తల్లీతండ్రి ఒప్పుకోలేదు "లక్షల కట్నం వదులుకుని, ఆ మధ్యతరగతి సంబంధం చేసుకునే ఖర్మ నీకు పట్టిందేమో కాని మాకు పట్టలేదు. పిచ్చి పిచ్చి వేషాలెయ్యకు" అని ఖచ్చితంగా చెప్పాడు రవి తండ్రి నందనరావు. చివరి ప్రయత్నంగా "మీకు నాకు రాం రాం" అని బెదిరించాడు రవి. అయినా ప్రయోజనం లేకపోయింది దాంతో వీళ్ళ నెదిరించి పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకొని విసురుగా బయటికొచ్చాడు.

అన్యమనస్కంగా అవంతి యింటికొచ్చాడు. యింట్లోనే వున్న అవంతి తండ్రి కుటుంబరావు గారు పలకరించాడు రవిని

"అమ్మాయి సంగతంతా చెప్పింది బాబు మీ యింట్లో ఏమంటున్నారు?"

"ఇంట్లో అడ్డు చెప్పన్నారు మీరు మాత్రం కాదనకూడదు."

"నాదేం వుంది బాబు అంతా అమ్మాయిష్టం. దాని యిష్టం నీ యిష్టం ఒకటే కాబట్టి సరే అంటున్నాను" అన్నాడు లౌక్యంగా కుటుంబరావు డబ్బున్న అల్లుడు వూరకే వస్తున్నాడని.

"థాంక్సండీ" రవి

"ఎల్లుండి మంచిది. మంచిరోజు చూసి ముహూర్తం పెట్టుకుందాం. రిజిష్టరు పెళ్ళయినా మంచిరోజుండాలి గదా ఎల్లుండోసారి కన్పించు" అని చెప్పి బజారుకి వెళ్ళాడు కుటుంబరావు.

కుటుంబరావుకి లాటరి టిక్కెట్ల వ్యసనం వుంది. చాలీచాలని జీతం. ఏ లాటరి అయినా తగలకపోద్దా, ముగ్గురినీ అవంతీ, ఇంద్రాణి, వసుధలను వదిలించుకోలేనా అనే ఆశతో జీతంలో కొంచెం డబ్బు లాటరి టిక్కెట్లకు తగలేస్తున్నాడు. ఆ అలవాటుతోనే టిక్కెట్లు పట్టుకెళ్ళి షాపులో యిచ్చాడు రిజల్ట్ చూడమని

"అబ్బే, ఏమీ తగల్లేదండి" ఎప్పుడూ వచ్చే జవాబే వచ్చింది